తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
02 ఏప్రిల్ 2024
పేజీలు : 08

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని, హన్మాన్ పుర యూనిక్ ఫంక్షన్ హాల్ లో షేక్ ఉమర్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డితో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఎన్‌పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, సి రాఘవేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, నసీర్ మున్నాబ్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.



## వేసవిలో దాహం తీర్చడం మహా భాగ్యం..!

### శక్తిపీఠం వ్యవస్థాపకులు శాంతానంద్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

వేసవి కాలంలో ప్రజల దాహం తీర్చడం మహా భాగ్యం అని శక్తి పీఠం వ్యవస్థాపకులు శాంతనంద పురోహిత్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని సెంటర్ చౌక్ లో 1983 ఇంటర్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో పట్టణానికి దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వేసవి తాపానికి కొన్ని మంచినీళ్ళు అడుగుతారని అన్నారు. కానీ భోజనం ఎవరు అడగరని అన్నారు. వేసవి తాపం నుంచి రక్షించేందుకు పూర్వ విద్యార్థులు చాలివెంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.పూర్వ విద్యార్థులు కే.భీమయ్య గౌడ్,రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ గత ఏడాది నుంచి చలివెంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహం తీరుస్తుందని తమకు ఎంతో సంతృప్తి నిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో జగదీష్, బివిఎన్ రెడ్డి, మెలగిరి కాంబ్లే, సత్యనారాయణ, సత్యనారాయణరెడ్డి, గోపాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## బీరప్ప బండారు ఉత్సవాల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వంశీచంద్ రెడ్డి

మక్తల్, ఏప్రిల్ 01 (జనం సాక్షి)

కుర్వ కులస్తుల ఆధ్వర్యంలో బీరప్ప బండారు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పెద్ద జట్రం, కాట్రేవ్ పల్లి గ్రామాల్లో బీరప్ప బండారు ఉత్సవాలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 5లో..



## రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి డీకే అరుణకి లేదు..!

### డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకుని బిజెపి అభ్యర్థి డీకే అరుణ మతిభ్రమించి మాట్లాడుతున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి, అర్హత ఆమెకు లేదని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే మీడియా దృష్టిలో పడొచ్చు అన్న ఉద్దేశంతో గాని, బిజెపి అధినాయకత్వం దృష్టిలో పడొచ్చు అన్న ఉద్దేశంతోనే డీకే అరుణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. డీకే అరుణ బిజెపి పార్లమెంట్ అభ్యర్థిత్వాన్ని బిజెపి కార్యకర్తలే సహకరించడం లేదని, డీకే అరుణ తీరు బిజెపి కార్యకర్తలకు కూడా నచ్చడం లేదని జిఎంఆర్ అన్నారు . మరోసారి ముఖ్యమంత్రిపై విమర్శలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని డీకే అరుణను ఆయన హెచ్చరించారు. డీకే అరుణకు, ఆమె తండ్రికి, తమ్ముడికి ఎమ్మెల్యేలను చేసి, మిగతా5లో

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** నారాయణపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం నారాయణపేట జిల్లా (రెవెన్యూ) అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాకు చెందిన రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ఆరబెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు.

మిగతా5లో

# రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

మఖ్తల్ ఏప్రిల్ 01 (జనంసాక్షి)

లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీ బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న క్లబ్ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని అధ్యక్షుడు అంబదాస్ రావు తెలిపారు. డిస్ట్రిక్ట్ విజన్ చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో, రామ్ రెడ్డి లైన్స్ కంటి దవాఖాన సహకారంతో కంటి సమస్యలు ఉన్న వారు రావాలని, ఉచిత కంటి పరీక్షకు వచ్చేవారి వయస్సు 50 సంవత్సరాలు పైబడి ఉండాలని, వచ్చేముందు రేషన్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు మూడింటి జిరాక్స్ ప్రతి తమ వెంబడి తీసుకురావాలని సూచించారు. మఖ్తల్ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# రాములోరి కళ్యాణానికి 2 గ్రాముల బంగారం అందజేత

మఖ్తల్ ఏప్రిల్ 01 (జనం సాక్షి)

మఖ్తల్ పట్టణంలో వెలసిన జాంబవంత ప్రతిష్ఠాపిత శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కోసం మఖ్తల్ పట్టణానికి చెందిన మహేష్ సాగర్ 2 గ్రాముల బంగారంను అందజేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చకులు ప్రాణేశాచారి, అరవిందాచారి, సిబ్బంది శ్రీనివాస్ సమక్షంలో 2 గ్రాముల బంగారంను అందించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు మున్సిపల్ చైర్ పర్సన్ పావని మల్లికార్జున్ పది గ్రాముల బంగారం అందించగా...ఇతర దాతలు సైతం కళ్యాణోత్సవం కోసం తమ వంతు సాయం అందిస్తున్నారు.



## ఘనంగా పదవీ విరమణ మహోత్సవం

మఖ్తల్ ఏప్రిల్ 01 (జనం సాక్షి)

మఖ్తల్ మండలం గుడిగండ్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య పదవీ విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేస్తున్న హెచ్ఎం క్రిష్టయ్యను శాలువా కప్పి సత్కరించారు. పదవీ విరమణ అనంతరం సమాజ సేవ చేస్తూ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. అనంతరం క్లస్టర్ హెచ్ ఎం అనిల్ గౌడ్, తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శేరి క్రిష్ణా రెడ్డి, నర్సింహ, ఉపాధ్యాయులు భీం రెడ్డి, రవీందర్, ఇతర ఉపాధ్యాయ సంఘాల నేతలు, టీచర్లు సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఖాజా బాబా ఆరోగ్య పరిస్థితి పరామర్శించిన ఎమ్మెల్యే

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 01 (జనం సాక్షి)



గుండె సంబంధిత ఇబ్బందితో హైదరాబాదులోని అపోలో ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వనపర్తి పట్టణానికి చెందిన ఖాజా బాబాను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు.తన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఇబ్బంది ఏమీ లేదని తాను అన్నివేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే ఆయనకు భరోసా కల్పించారు. ఈ పరామర్శలో శేఖర్, పాషాగారులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా చేరికలు

మఖ్తల్ ఏప్రిల్ 01 (జనం సాక్షి)

మఖ్తల్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లోకి చేరికల పర్వం కొనసాగుతోంది. తాజాగా నర్వ మండలం పాతర్ చేడ్ గ్రామం నుంచి వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధి పది లక్షలకు పెంపు, 500 కేగ్యాస్ సిలిండర్ , 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నామని చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్



నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 01 (జనం సాక్షి)

రేవల్లి మండలం కేశంపేట పాతతాండలో సర్పంచ్ గౌడనాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ మంత్రికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజములో దేవాలయాల నిర్మాణం ప్రజలో పెరిగిన భక్తికి సంస్కృతికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గౌడ నాయక్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు

మఖ్తల్ ఏప్రిల్ 01 (జనం సాక్షి)

నర్వ మండలంలోని లక్ష్మిరెడ్డిపల్లి గ్రామంలో ప్రజలకు సామాజిక అంశాలు అయినా మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలు, పోలీస్ చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల ఉపయోగాలు తదితర విషయాలపై పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్వ హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు మాట్లాడుతూ దొంగతనాల నివారణ కొరకు, అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించడానికి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. దొంగతనాల పట్ల అప్రమత్తంగా



ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎవరిపైన అన్న అనుమానం ఉంటే వెంటనే పోలీసు డయల్ 100 సమాచారం అందించాలని అన్నారు. గ్రామాలలో యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల అనారోగ్యానికి గురై ఆస్పత్రుల పాలవుతారని మరియు ఆర్థికంగా నష్టపోతారని ప్రజలకు సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ గుర్తుంచుకోని సమాచారం ఇవ్వాలని మరియు తోటి మిత్రులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని ప్రజలకు సూచించారు. అలాగే అత్యవసర సమయంలో డయల్ 100 కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కళాబృందం పోలీసులు పాటల ద్వారా మాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్వ కానిస్టేబుల్ సతీష్, పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్య నాయక్, గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు 100 శాతం హాజరైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

మఖ్తల్ ఏప్రిల్ 01 (జనంసాక్షి)

మక్తల్ మండలం లోని అనుగొండ ప్రాథమిక పాఠశాలలో 1'వ తరగతి నుండి 5'వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులలో గత మార్చి నెలలో వందకు వందశాతం హాజరైన 28 మంది విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. వెంకటేష్ ప్రోత్సాహక బహుమతులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ "ఉత్తమ విద్యార్థులు అంటే క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని, నేర్చుకుని క్రమశిక్షణగా ఉండే వాళ్లనే ఉత్తమ విద్యార్థులుగా చెప్పవచ్చు అని అలాంటి విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి వారి తల్లిదండ్రులకు, వారి పుట్టిన గ్రామానికి మంచి పేరు తెచ్చిన వాళ్ళు అవుతారని" అన్నారు. అందుకే అన్ని తరగతుల విద్యార్థిని, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు అయ్యి ప్రోత్సాహక బహుమతులకు అర్హతను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జే. ప్రేమ్ కుమార్ మరియు బి. టైటాస్ పాల్‌లు పాల్గొన్నారు.

## బీజేపీ వనపర్తి మండలం ఇన్చార్జిగా పెద్దిరాజు

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 01 (జనం సాక్షి))



పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వనపర్తి మండల బీజేపీ ఇన్చార్జిగా జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజును జిల్లా బీజేపీ అధ్యక్షులు డి.నారాయణ నియమించారు. ఈ సందర్భంగా మండల ఇన్చార్జిగా నియమితులైన పెద్దిరాజు మాట్లాడుతూ వనపర్తి యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి,,బిజెపి ప్రధాన కార్యదర్శి, రెండు పర్యాయాలు మండల అధ్యక్షునిగా ప్రస్తుతం జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నా సేవలను గుర్తించి వనపర్తి మండల ఇన్చార్జిగా నియమించిన జిల్లా అధ్యక్షులు డి.నారాయణకి, రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మండల ఇన్చార్జిగా మండల అధ్యక్షులు మండలంలోని సీనియర్ నాయకులను సమన్వయం చేసుకుంటూ జిల్లా, రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను విజయవంతం చేస్తూ వనపర్తి మండలంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సమస్యల సాధనకై కృషి చేస్తానని పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా కొనసాగనున్న శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు

**కృష్ణ ఏప్రిల్ 01 (జనం సాక్షి)**

మండలం గుడెబల్లూర్ గ్రామంలో ప్రతి ఏటా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర, తిమ్మప్ప)స్వామి దేవాలయంలో 22-04-2024 తేదీ నుండి 30-04-2024 తేదీ వరకు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు (జాతర) జరుగుతుందని శ్రీవారి దేవాలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో జరుగు ప్రధానమైన కార్యక్రమాల గురించి ఇలా సోమవారం తెల్లవారుజామున ఉదయం 5 గంటలకు కృష్ణ నది జలంతో గంగా అభిషేకం,ధ్వజారోహణం, స్వామివారికి సర్వాలంకారం, అంకురార్పణ, అదేరోజు అవుసలి,వడ్ల, (విశ్వబ్రాహ్మణుల) వారి గృహంలో స్వామివారి రథం, కళాశాలకు పూజ,



సాయంత్రం ఐదు గంటలకు స్వామివారి వ్రతం, కళాశాలను దేవస్థానానికి తీసుకెళ్లడం అనంతరం రథల పైన కళాశాలను ప్రతిష్టాపించడం, అనంతరం గరుడ ధ్వజారోహణం, శ్రీవారికీ మహా నైవేద్యం, అన్నసంతర్పణ, మరుసటి రోజు భక్తుల నుండి స్వామివారికి గండ ద్వీపాల సమర్పణం అనంతరం రథంగా హెూమం, కల్యాణోత్సవం, కళశా, ఆభరణముల పూజలు, గోవిందా నామ స్మరణ, నినాదాలతో,శ్రద్ధ భక్తితో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా మరుసటి రోజు23-04-2024 నాడు మంగళవారం తెల్లవారుజామున 5 గంటలకు ప్రభోత్సవం, జ్యోతులు, కళశా ఆభరణములు మధ్యాహ్నం మూడు గంటలకు ఉద్దాల సేవ పురవీధుల గుండా తిరుగుతూ సాయంకాలం 7 గంటల వరకు దేవస్థానానికి చేరుకుంటుందని అన్నారు.అదేవిధంగా రాత్రి 10 గంటలకు కళ్యాణ మహెూత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.మూడవ రోజు అనగా 24-04-2024 నాడు బుధవారం తెల్లవారుజామున 5 గంటలకు మహా రథోత్సవం, అదేరోజు సాయంత్రం 5 గంటలకు పాలవుట్ల సేవా, గురువారం రోజు కృష్ణ నదిలో అమృత స్నానం, కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## నవోదయలో ప్రవేశ పరీక్ష ఫలితాలను వెల్లడించిన ప్రిన్సిపల్ భాస్కర్ కుమార్

**బిజినేపల్లి ఏప్రిల్ 1 (జనం సాక్షి)**



వట్టెం జవహర్ నవోదయ విద్యాలయాలో ఆరు.తొమ్మిదవ తరగతులలో ప్రవేశానికి గాను ఇటీవల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రవేశ పరీక్ష లో ఉత్తీర్ణులై, ఎంపికైన విద్యార్థుల ఫలితాలను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ పి. భాస్కర్ కుమార్ సోమవారంఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతిలో ప్రవేశానికి ఎంపికైన 80 మంది విద్యార్థులు, 9వ తరగతిలో ప్రవేశానికి ఎంపికైన 9 మంది విద్యార్థుల ఫలితాల వివరాలను నవోదయ వెబ్సైట్లో ఉంచినట్లు మరియు ఎంపికైన విద్యార్థులకు వారి వ్యక్తిగత ఫోన్ నెంబర్లకు, చిరునామాకు వాట్సప్ మెసేజ్‌ల ద్వారా,పోస్టు ద్వారా సమాచారాన్ని అందించి ,సంబంధిత ఫారములను పంపుతున్నట్లు ఆయన చెప్పారు. ఎంపికైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు నవోదయ విద్యాలయానికి ప్రత్యక్షంగా రావలసిన అవసరం లేదని ఎంపికైన వారందరికి వ్యక్తిగతంగా సమాచారము అందించి ధ్రువపత్రాలను సేకరిస్తామని, అన్ని వివరాలను ఎంపికైన వారందరికి తెలుపుతామని ఆయన తెలిపారు.



## నిరుపేద వధువుకు పుస్తే మట్టెల పంపిణీ

**దౌల్తాబాద్ ఏప్రిల్ 1(జనం సాక్షి)**

దౌల్తాబాద్ మండల పరిధిలో దొమ్మాట గ్రామనికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బైండ్ల కవిత కుమార్తె నిరుపేద వధువు అంజలి వివాహానికి ప్రజాహిత పౌండేషన్ మామిడి మోహన్ రెడ్డి సహకారంతో ఎంపీటీసీ లక్ష్మి మోహనరావు, మండల యువజన అధ్యక్షులు నర్రా రాజేందర్ చేతుల మీదుగా పుస్తే మట్టెలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సల్ల స్వామి, అంజిరెడ్డి, రాజు, సురేష్, అంజి, ప్రశాంత్, పప్పి తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### ఏపీఎం ఆస కిషన్

**దౌల్తాబాద్ ఏప్రిల్ 1(జనం సాక్షి)**



దౌల్తాబాద్ మండల కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం ఆస కిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వరికి ఏ గ్రేడ్ మద్దతు ధర 2203/- రూపాయలు, బి గ్రేడ్ 2183/- రూపాయలు ప్రకటించిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.రైతులందరు ముందుగా ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లను ధాన్యం కేంద్రాల వద్ద ఇవ్వాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ గఫూర్ కాద్రి, ఏంసి సెక్యూరిటీ సుగ్రీవ్, వంశి, ఏఈఓ సంతోష్, సిసి విజయలక్ష్మి, వివోఏ యాదగిరి, వివో అధ్యక్షురాలు ఏసుమని, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

### డి.అంజయ్య,మండల విద్యాధికారి

**సదాశివపేట ఏప్రిల్ 1 (జనం సాక్షి) :**

నిజాంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ళ రుద్రప్ప మార్చి 31 పదవి విరమణ పొందిన సందర్భంగా ఈరోజు మండలంలోని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షా అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గజ్జాల రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని రుద్రప్ప సేవలను కొనియాడారు. సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రుద్రప్ప ను ఘనంగా సన్మానించారు. విశ్వ ఫౌండేషన్, అక్కల్ కోట శివపురి వారు తల్లిదండ్రులు లేని 5 మంది విద్యార్థులకు ?15 వేల రూపాయల ఆర్థిక సహాయం, రాత సామాగ్రి, స్టడీ మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి.అంజయ్య, సిఎంఓ వెంకటేశం, ఏఎంవో అనురాధా, డిసిఇబి సెక్రెటరీ లింబాజీ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాఠశాల సిబ్బంది, సీఆర్పీలు పాల్గొన్నారు.

# పేదింటి వదువుకు పుస్తే మట్టెలు పంపిణీ

**దౌల్తాబాద్ ఏప్రిల్ 1(జనం సాక్షి )**



ఇంటి పెద్దదిక్కులేని పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తె మట్టెలు అందజేసి పెళ్లికి తమ వంతు సహకరం అందించడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం దొమ్మట గ్రామంలో నిరుపేద వధువు బైండ్ల అంజలి వివాహానికి పుస్తే మెట్టెలు, పెళ్లి చీర అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం దొమ్మట గ్రామానికి చెందిన బైండ్ల కవిత-యాదగిరి దంపతుల కూతురు అంజలి వివాహానికి పుస్తె మెట్టెలు అందజేయడం జరిగిందన్నారు. ఈ దంపతులకు కూతూరు, ఒక కుమారుడు ఉన్నారు. అంజలి తండ్రి యాదగిరి 10 సంత్సరాల క్రితమే అనారోగ్యంతో మరణించాడంతో కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయారు. అస్సలే నిరుపేద కుటుంబం ఆడబిడ్డ పెళ్ళి చేయాలంటే తలకు మించిన భారంగా ఉంటుంది. అంజలి వివాహానికి ఎస్ఆర్ ఫౌండేషన్ తరపున పుస్తె మెట్టేలు అందజేయడం జరిగింది.ఇంకా మానవతావాదులు ఎవరైనా ఉంటే నిరుపేద వివాహానికి సహాయం చేయగలరని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, అయేషా పర్వీన్, గ్రామస్తులు బైండ్ల నరేష్, సుధాకర్, బాబు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహశీల్దార్

**కృష్ణ ఏప్రిల్ 01, (జనం సాక్షి)**

మండల కేంద్రంలోని హిందూపూర్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) డిఆర్డిఎ – ఐకెపి వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం తహశీల్దార్ దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ఆరబెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు విక్రయించి లబ్ది పొందాలని సూచించారు. 2023-24 యాసంగి సీజన్‌లో వరి ధాన్యం దిగుబడి వస్తుందన్నారు.ఏప్రిల్ మొదటి వారం లోపు వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అందులో భాగంగానే శనివారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) డిఆర్డిఎ- ఐకెపి అధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు అయన తెలిపారు. కాగా ప్రస్తుతం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2203, సాధారణ రకానికి రూ. 2183 ధరలు లభించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో



తహశీల్దార్ దయాకర్ రెడ్డి, సివిల్ సప్లై శాఖ అధికారులు, డిఆర్ డిఎ-ఐకెపి (పిఏసిఎస్), రైతులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీహనుమాన్ పునర్ ప్రతిష్టాపన

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**చిలప్ చెడ్ ఏప్రిల్ 01 (జనం సాక్షి)**

శ్రీ హనుమాన్ పునర్ ప్రతిష్టాపన కార్యక్రమం మండల పరిధిలోని జగ్గంపేట గ్రామంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న శివ పంచాయతన హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా చివరి రోజున పూర్ణాహుతి విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలను హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో వేద పండితులచే నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నూతన దేవతామూర్తులను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టలో పాల్గొనడం మహద్భాగ్యమని పేర్కొన్నారు. ఆమె వెంట ఎంపీపీ వినోద దుర్గారెడ్డి గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ ధర్మారెడ్డి వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి నాయకులు అశోక్ రెడ్డి, అనంతరామ గౌడ్, షఫీ, సయ్యద్ హుస్సేన్, నరసింహారెడ్డి, దుర్గా రెడ్డి,గోపాల్ రెడ్డి, పోచయ్య, గోపాల్ రావు, మంతప్ప, గ్రామ పెద్దలు ఉన్నారు.

## నీలం మధును భారీ మెజార్టీతో గెలిపిస్తాం

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు పదాల రాములు

**దౌల్తాబాద్ ఏప్రిల్ 1(జనం సాక్షి)**



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధును భారీ మెజార్టీతో గెలిపిస్తామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు పదాల రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీగా యువ నాయకుడు నీలం మదును భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. బిజెపి పార్టీకి క్యాడర్ లేదని, బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలు దశలవారీగా అమలు చేస్తూ ప్రజా పరిపాలన కొనసాగిస్తుందని,పేదల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని రాబోయే ఎన్నికల్లో ఎక్కువ ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అన్నారు.



## శ్రీ భ్రమరాంబ మల్లయ్య స్వామి ఉత్సవాలకు ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం

**కల్వకుర్తి ఏప్రిల్ 1(జనం సాక్షి)**

కల్వకుర్తి మండలం జిలెళ్ళ గ్రామములో ఈ నెల 03 తేదీ నాడు భ్రమరాంబ మల్లయ్య స్వామి కళ్యాణం సందర్భంగా నాగర్ కర్నూల్ ఎంపీ రాములు, తెలంగాణ స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి కి కల్వకుర్తి మండల సర్పంచ్‌ల సంగం మాజీ అధ్యక్షులు జిలెళ్ళ మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్, జిలెళ్ళ కురుమ సంఘం నాయకులు చిక్కొండ ఆంజనేయులు, చిక్కొండ నాగరాజు, ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యాల రమేష్, గుమ్మ కొండ విష్ణు, బిజెపియువ నాయకులు నాప శివ, కొప్పుల శివ, చిక్కొండ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి



### తపస్ జిల్లా శాఖ డిమాండ్

**మక్తల్ ఏప్రిల్ 01 (జనం సాక్షి)**

2010కి ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి, నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం మక్తల్ కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల పదోన్నతులకు అనేక అడ్డంకులు సృష్టించడం వల్ల ఎంతోమంది ఉపాధ్యాయులు పదోన్నతులకు నోచుకోకుండా ఉద్యోగ విరమణ చేయడం ఎంతో బాధాకరమని అన్నారు. ఉద్యోగ విరమణకు చేరువలో ఉన్న ఉపాధ్యాయులను టెట్ రాయమని షరతు విధించడం సబబు కాదు అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి టెట్‌తో సంబంధం లేకుండా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు, మండల గౌరవ అధ్యక్షులు భీమ్ రెడ్డి, మక్తల్ మండల అధ్యక్ష కార్యదర్శులు రవీందర్ రాకేష్, తపస్ మండల నాయకులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న గొంగళ్ళ రంజిత్ కుమార్

**మల్దకల్ ఏప్రిల్ 01(జనం సాక్షి)**



మండల కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల నాయకులు ఉప్పరి కృష్ణ ఆహ్వానం మేరకు సోమవారం నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా నాయకులు ఆలూరు వెంకట్రాములు,గద్వాల మండల నాయకులు శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, మల్దకల్ మండల కార్యదర్శి తిమ్మప్ప, నాయకులు పరుషరాముడు, అంజి, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, మల్దకల్ మండల నాయకులు మీసాల కిష్టన్న ,బలిజ రాజు, ఎల్కూర్ రంగన్న, గోపాల్, దొడ్డన్న, సుదర్శన్, ఆశన్న,నేతన్న, లక్ష్మన్న, భూపతి నాయుడు, బంగి పరుష, హనుమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు

**మఖ్తల్ ఏప్రిల్ 01 (జనం సాక్షి)**



మఖ్తల్ పట్టణంలోని యాదవ్ నగర్ లో వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. ఆలయ పునర్నిర్మాణ పనుల్లో భాగంగా కళ్యాణ మండపం నిర్మించే పనులను ప్రముఖ శిల్పి, ఆలయ ప్రధాన రూపకర్త పద్మశ్రీ శ్రీపతి వేలు స్వామి పరిశీలించారు. అనంతరం పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ శ్రీరామ్ ఆధ్వర్యంలో శ్రీపతి వేలు స్వామిని సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఆలయ పునర్నిర్మాణ పనులు జోరుగా కొనసాగుతున్నాయని, అనుకున్న సమయంలో ఆలయ పనులు పూర్తి చేసి, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి నర్సిములు, కావలి ఆంజనేయులు, శ్రీహరి, కర్ని గోపి, తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్యంతో చదివితే ఏదైనా సాధించవచ్చు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

కృషి పట్టుదల లక్ష్యంతో చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు నని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరాఫ్ నాగరాజు, కొనంగేరి హన్మంతు అన్నారు. మండలంలోని శ్యాసన్ పల్లి గ్రామానికి చెందిన కోటజయశ్రీ కృష్ణయ్య కుమార్తె రాజేశ్వరి తెలంగాణ గురుకుల ఉపాధ్యాయుల ఎన్నిక పరీక్షల్లో టిజిటి ఇంగ్లీష్, సాంఘిక శాస్త్రం రెండు పోస్టులకు ఎంపికై నందున సోమవారం రాజేశ్వరిని శ్యాసన్ పల్లి గ్రామంలో తననివాసంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శాలువ జ్ఞాపిక తో ఘనంగా సత్కరించి మిఠాయి లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోవింద్ గేరి లక్ష్మి కాంత్, మోహన్ నారాయణ శ్రీనివాస్ నరేష్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు




## రాష్ట్రీయ కళామంచ్ సింగిడి 2024 పోస్టర్ ఆవిష్కరణ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

రాష్ట్రీయ కళామంచ్ "సింగిడి" 2024 పేరుతో నిర్వహించనున్న విద్యార్థి సాంస్కృతిక పోటీలను ఈ సంవత్సరం ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఏప్రిల్ 20, 21 తేదీలలో నిర్వహించనున్నట్లు ఏబీవీపీ పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్ తెలిపారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి కళని ప్రపంచానికి పరిచయం చేసేందుకు రాష్ట్రీయ కళామంచ్ "సింగిడి" 2024 పేరుతో విద్యార్థుల ముందుకు తీసుక రావడం జరుగుతుందనీ, విద్యార్థి కళాకారులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని ఆయన కోరారు. రాష్ట్రీయ కళామంచ్ "సింగిడి" 2024 పోస్టర్ ఏబీవీపీ పాలమూరు శాఖ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో సోమవారం వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అరవింద్, మధు, వేణు, రమణ, భవాని, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు..

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్

మొదటి పేజీ తరువాయి..

2023-24 యాసంగి సీజన్‌లో జిల్లాలో 1, 35,000 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని జిల్లా వ్యవసాయశాఖ అంచనా వేసిందని అందుకు అనుగుణంగా వరి ధాన్యం కొనేందుకు జిల్లాలో మొత్తం 123 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు సివిల్ సప్లై డీఎస్ఓ సుదర్శన్ తెలిపారు. ఏప్రిల్ మొదటి వారం లోపు వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అందులో భాగంగానే శనివారం పిఏసిఎస్ అధ్వర్యంలో సింగారం క్రాస్ రోడ్ వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ప్రారంభించారని ఆయన చెప్పారు. జిల్లాలోని మరికొన్ని ప్రాంతాలలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు అయన తెలిపారు. కాగా ప్రస్తుతం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2203, సాధారణ రకానికి రూ. 2183 ధరలు లభించే అవకాశం ఉందని డిఎస్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీఎం దేవదాస్, సివిల్ సప్లై శాఖ అధికారులు, పిఏసిఎస్ పాల్గొన్నారు.

# బీరప్ప బండారు ఉత్సవాల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వంశీచంద్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి పెద్ద జత్రంలో బండారు ఉత్సవాల్లో పాల్గొన్నారు. పెద్దఎత్తున కురుమకులస్తులు బండారు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీరప్పతో పాటు..అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆ తర్వాత కుటుంబసభ్యులందరూ ఒకరిపై మరొకరు బండారు చల్లుకున్నారు. జెడ్పి చైర్ పర్సన్ కే. వనజ ఆంజనేయులు గౌడ్ పాల్గొని బీరప్ప దేవరను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. కుర్వ కులస్తులపై బండారు చల్లి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పూజారి, కాంగ్రెస్ నాయకులు కె.ఆంజనేయులు గౌడ్, గణేష్ కుమార్, బోయ రవికుమార్, వాకిటి శీను ,కావలి తయప్పా, సూర్య ప్రకాష్ రెడ్డి, ఆత్మకూరు గంగాధర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్ ,దాసరి చెన్నప్ప ,తెలుగు రవి, కుర్వ సంఘం నాయకులు నాయకడు లింగప్ప , గడ్డం నరసప్ప, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జెడ్పి చైర్ పర్సన్ వనజ ఆంజనేయులు గౌడ్‌లను ఉరవకులస్తులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.



# జిల్లా న్యాయ మూర్తి చేతుల మీదుగా బాధ్యతలు చేపట్టిన కొత్త కమిటీ

నాగర్ కర్నూల్ ఆర్సీ ఏప్రిల్ 01(జనం సాక్షి):

రాష్ట్ర బార్ అసోసియేషన్ ఆదేశాల అనుసారం నాగర్ కర్నూల్ బార్ అసోసియేషన్‌కు నిర్వహించిన ఎన్నికల్లో విజయం సాధించిన కొత్త కమిటీ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి చేతుల మీదుగా కమిటీ నేడు కొలువుదిరింది. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కోర్టులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా వి. రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడిగా వి. రఘునాథ్ రావు, ప్రధాన కార్యదర్శిగా ఏ. పర్వత రెడ్డితో పాటు నూతన కమిటీ బహ్యతలు చేపట్టింది. బాధ్యతలు చేపట్టిన కొత్త కమిటీకి సీనియర్ జూనియర్ న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

# గుండెపోటుతో రిటైర్డ్ ఉపాధ్యాయుడు మృతి

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 01 (జనం సాక్షి)

రిటైర్డ్ ఉపాధ్యాయుడు, మాజీ విలేకరి శివప్రసాద్ (63) శనివారం గుండెపోటుతో మరణించినట్లు ఆలస్యంగా తెలిసింది. వారు స్వగ్రామం ఖిల్లా గణపురం మండలం మానాజీపేటలో అంత్యక్రియలు జరిగాయి. శివప్రసాద్కు భార్య, కూతురు, కుమారుడు ఉన్నట్లు తెలిసింది. శివప్రసాద్ గతంలో ఆంధ్రజ్యోతి దినపత్రిక విలేకరి పనిచేసే ఉపాధ్యాయుడిగా రిటైర్డ్ అయ్యారు. ప్రస్తుతం ప్రజా గొంతుక దినపత్రికలో విలేకరిగా పని చేస్తూ ఉండేవాడు. శివప్రసాద్ మృతి పట్ల పలువురు జర్నలిస్టులు శ్రీనివాసులు, రామన్ గౌడ్, ముకుందరావు, స్నేహితులు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు.

# రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి డీకే అరుణకు లేదు

మొదటి పేజీ తరువాయి..

మంత్రిగా చేసి వారికి, వారి కుటుంబానికి రాజకీయ బిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీని విమర్శించడం డీకే అరుణ అవకాశవాదానికి, వెన్నుపోటు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా పాలమూరు జిల్లాకు డీకే అరుణ చేసింది ఏమీ లేదని, ఆమె మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆమె భర్త చేసిన లిక్కర్ దందా, సారా దందా, కాంట్రాక్టర్లను బెదిరించడం లాంటి అరాచకాలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు మర్చిపోలేదని ఆయన గుర్తు చేశారు. గత పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రానికి మోదీ చేసిందేమి లేదని, డీకే అరుణ బీజేపీలో చేరి జాతీయ ఉపాధ్యక్షురాలు పదవి తెచ్చుకున్నారు తప్ప మహబూబ్ నగర్ జిల్లాకు ఆమె ఏం సాధించారో చెప్పాలన్నారు. వంద రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటే, డీకే కళ్ళు మండుతున్నాయని, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డీకే అరుణ పోటీనే కాదని, రెండు లక్షల ఓట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచందర్ రెడ్డి గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. డీకే అరుణను చిత్తుగా ఓడించి పాలమూరు పార్లమెంట్ ప్రజలు రాజకీయ సమాధి చేయబోతున్నారని, ప్రస్తుతం ఆమె "అవుట్ డేటెడ్" పొలిటీషన్ అని, గద్వాలలో బిజెపి పార్టీని, బిఆర్ఎస్ కు తాకట్టు పెట్టిన విలువలు లేని రాజకీయ నాయకురాలు డీకే అరుణ అని జియంఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పూటకో పార్టీ మారే డీకే అరుణకు రాహుల్ గాంధీ పేరు ఎత్తే అర్హత కూడా లేదని మండిపడ్డారు. కేసీఆర్‌కు అధికారం పోయాక రైతులు గుర్తుకొచ్చారని, అధికారంలో ఉన్న పదేండ్లలో ఏనాడూ రైతుల గురించి ఆలోచించని కేసీఆర్ నేడు పంట పొలాలను పరిశీలించడం విడ్డూరంగా ఉందన్నారు. గతేడాది వడగండ్ల వానతో వేలాది ఎకరాల్లో పంట నష్టపోతే పరిహారం ఇవ్వని పిట్టల దొర కేసీఆర్ ఈరోజు ?రైతుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాజకీయ లబ్ధికోసమే కేసీఆర్? పంటపొలాలను పరిశీలిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్, టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి , మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మహబూబ్నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాధా అమర్, మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బెక్కరి అనిత, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిబాబా, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ బీఆర్ఎస్‌లో బయటపడ్డ విభేదాలు

- మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్‌ను అధ్యక్ష పదవి నుండి తొలగించాలని సమావేశం ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ నాయకులు
- సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలోనే బాహాభాహీ
- పార్లమెంట్ ఎన్నికల ముంగిట రెండు వర్గాలుగా చీలిన బిఆర్ఎస్
- ఎమ్మెల్యే కొత్త కు తల నొప్పిగా మారిన మండల నాయకుల గ్రూపు తగాదాలు



దౌల్తాబాద్ ఏప్రిల్ 1(జనం సాక్షి)

పార్లమెంట్ ఎన్నికల ముంగిట దౌల్తాబాద్ బీఆర్ఎస్ పార్టీలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. ప్రస్తుత మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్‌ను మార్చాలని బిఆర్ఎస్ నాయకులు శౌరీపూర్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. మండల అధ్యక్షుడు మార్పుకు కొంత మంది అనుకూలంగా కొంత మంది వ్యతిరేకంగా మాట్లాడటం వల్ల గొడవ జరిగింది. ప్రస్తుత అధ్యక్షున్ని మారుస్తామని జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పడంతో నూతన అధ్యక్షుడు పేర్లు చెప్పమని చెప్పడంతో ప్రస్తుత అధ్యక్షుని వర్గం అభ్యంతరం చెప్పడంతో గొడవకు దారి తీసింది. ఉద్యమ సమయం నుండి పార్టీలో పనిచేస్తున్న వారికి కాకుండా పార్టీ పిరాయించిన వారికి పదవుల్లో ప్రాధాన్యత కల్పించారని సీనియర్లు మండి పడ్డారు. ఇకనైన కష్టపడి పనిచేసే వారికి పదవులు ఇవ్వాలని సీనియర్లు ఎమ్మెల్యే కొత్తకు అల్టిమేటం జారీ చేశారు. నామినేటెడ్ పదవుల్లో కూడా సీనియర్లకు కాకుండా కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికే ప్రాధాన్యత కల్పించారని మండిపడ్డారు.

# విద్యార్థులలో ప్రతిభను గుర్తించడమే త్రివేణి పాఠశాలల విజయం

## త్రివేణి పాఠశాలల డైరెక్టర్ విజయేంద్ర చౌదరి



వీపనగండ్ల ఏప్రిల్ 01 (జనం సాక్షి).

విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించడమే త్రివేణి పాఠశాలల విజయమని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ విజయేంద్ర చౌదరి అన్నారు. త్రివేణి పాఠశాల నిర్వహించిన ఫన్ ఫెస్ట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మానసిక వైద్య నిపుణుల కౌన్సిలర్ డాక్టర్ శ్రీనాథ చారి మరియు త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ విజయేంద్ర చౌదరి మాట్లాడుతూ... క్రమశిక్షణ, పట్టుదల, ఫలితాలు పద్ధతిలో విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. విద్యార్థులు ఏ పాఠ్యాంశాల్లో నైపుణ్యత ప్రతిభ ఉంటుందో తగినట్లుగానే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో శిక్షణ ఇస్తామని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు సరియైన కరికులం రూపొందించి, ప్రణాళిక ప్రకారం పాఠ్యాంశాలు పూర్తిచేసి విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి పోటీ పరీక్షలు నిర్వహిస్తూ వారి ప్రతిభను వెలికి తీస్తామని అన్నారు. తల్లిదండ్రులు మా పైన ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విద్యార్థులను విద్యారంగంలో తీర్చిదిద్దుతున్నామని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని తెలిపారు. మానసిక వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనాథ చారి మాట్లాడుతూ విద్యార్థులకు చదవాలని ఇవ్వద్దని సలహా ఇచ్చారు. అదేవిధంగా ఐదవ తరగతి లోపు చిన్నారులకు శిక్షించడం వంటి పద్ధతులు పాటించరాదని, ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు క్రమశిక్షణ మరియు చదువు విషయంలో కఠినంగా ఉండాలని, ఆపై తరగతుల విద్యార్థుల దగ్గర స్నేహితుల తల్లిదండ్రులకు ఉండాలని సలహా ఇచ్చారు. పూజ మరియు దేదీప్య విద్యార్థులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో తమ భరతనాట్యంతో ముఖ్య అతిథులను కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు. పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీ సుధా, సి.ఆర్. ఓ వెంకట్రావు, సెంట్రల్ సైన్స్ అధికారి సుబ్బారావు, కోఆర్డినేటర్ నటరాజ్, ఉపాధ్యాయ బృందం మరి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణ స్వామి దేవాలయం టెంకాయల వేలం 2,30,000

**మల్దకల్ ఏప్రిల్ 1(జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలంసద్ద లోనిపల్లి గ్రామంలోని సోమవారం శ్రీ కృష్ణ స్వామి దేవాలయం టెంకాయల వేలంపాట నిర్వహించారు. ఈవో పురేందర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామానికి చెందిన రామ్ గోపాల్ అనే వ్యక్తి 2 లక్షలు 30000 రూపాయలకు పాట పాడి దక్కించుకున్నాడు. సంవత్సరం పాటు టెంకాయలు అమ్ముకొనుటకు వేలంపాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామకృష్ణ, ఆలయఅర్చకులు పాండురంగయ్య, సంజీవరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో రంగస్థలం కళాకారుడు మృతి

**మల్దకల్ ఏప్రిల్ 1 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఏల్కూరు గ్రామంలోని సోమవారం ప్రభుత్వ గుర్తింపు పొందిన రంగస్థలం కళాకారుడు బంగి సవరన్న (70)సంవత్సరాలు గుండెపోటుతో మృతి చెందాడు.బంగి సవరన్న అనేక రంగస్థలం నాటకాలలో పేరు పొంది కళా ప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత వీరికి గుర్తింపు ఇచ్చి ప్రతి నెల పింఛన్ సౌకర్యం కల్పించింది. ఈయన మృతి పట్ల పలు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు, జిల్లా రంగస్థలం కళాకార సంఘం అధ్యక్షులు, కళాకారులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## ఘనంగా కొమ్మూరి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చేర్యాల ఏప్రిల్ 01 (జనం సాక్షి):**

కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ యువ నాయకుడు కొమ్మూరి రాకేష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాకేష్ రెడ్డి రాబోయే రోజుల్లో రాజకీయంగా మరింత అభివృద్ధి చెంది యువతను చైతన్యపరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## లోక్ సభ ఎన్నికల సందర్భంగా పిఓ, ఏపీఓ, ఓపిఓలకు ఈ నెల 6,7,8 తేదీల్లో శిక్షణ

### రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి రవి నాయక్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

లోక్ సభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు మాస్టర్ ట్రైనర్స్ పిఓ, ఏపిఓలు, ఓపిఓలకు సరైన శిక్షణ అందించాలని , శిక్షణ ద్వారానే వారు ఎన్నికలలో సక్రమంగా విధులు నిర్వహించ గలుగుతారని రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసి హాల్ లో 26 మంది మాస్టర్ ట్రైనర్స్ , సిబ్బందికి జిల్లా విద్యా శాఖ అధికారి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ సమయంలో, ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత, పోలింగ్ సమయంలో, విధులు, విభాగాలు, ఎన్నికల నియమాలు, సక్రమంగా పిఓలు, ఏపిఓలు, ఓపిఓలకు మహబూబ్ నగర్, జడ్చర్ల, దేవర కద్ర నియోజకవర్గాలలో ఈ నెల 6,7,8 తేదీలలో నిర్వహించే శిక్షణా కార్యక్రమంలో వివరించాలని అన్నారు. పి.ఓ హ్యాండ్ బుక్‌లో నిబంధనలు, పి.ఓ డైరీ, రిపోర్ట్‌లపై వారికి శిక్షణాలో క్షుణ్ణంగా వివరించాలని అన్నారు. ఎన్నికల శిక్షణకు హాజరు కాని వారిపై ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, పోస్టల్ బ్యాలెట్స్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలియజేసారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**




మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సోమవారం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మాత్రమే మైనారిటీ ల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. జిల్లా కేంద్రంలో ఎవరైనా ముస్లింలు చనిపోతే పూడ్చేందుకు స్థలం లేకుండేదని తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే జిల్లా కేంద్రంలో నాలుగు ప్రాంతాలలో స్మశాన వాటికలకు స్థలం కేటాయించడంతో పాటు వసతులు కల్పించేందుకు నిధులు ఇచ్చినట్టు ఆయన చెప్పారు. మసీదుల అభివృద్ధితో పాటు దర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించినట్టు తెలిపారు. ముస్లిం పిల్లలు చదువుకునేందుకు తెలంగాణలోనే అత్యధికంగా మైనారిటీ గురుకులాలు తీసుకురావడంతో పాటు సొంత పాఠశాల భవనల నిర్మాణం కోసం 128 కోట్ల తీసుకువచ్చానని, భవనాల నిర్మాణం కొనసాగుతున్నాయని అన్నారు. కోటి రూపాయలతో హజ్ హౌస్ నిర్మాణం కొనసాగుతుందని చెప్పారు. అనంతరం ఎంఐఎం పార్టీ అధ్యక్షులు హదీ నివాసంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది అబ్దుల్లా, మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కట్ట రవికిషన్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తకీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలు చేశాం..అధైర్య పడొద్దు

## మాజీ మావోయిస్టు ఎత్తం కృష్ణయ్య

**వీపనగండ్ల, ఏప్రిల్ 02 (జనం సాక్షి)**




సమాజంలో మార్పు కోసం ప్రాణత్యాగానికి సైతం సిద్ధమై ఎన్నో ఉద్యమాలు చేశామని అలాంటి మనం ధైర్యంగా ఉండాలని మనకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని లొంగిపోయిన మాజీ మావోయిస్టుల కోసం, అదేవిధంగా సమస్యలలో ఉన్న మాజీ మావోయిస్టు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని మాజీ మావోయిస్టు ఎత్తం కృష్ణయ్య అలియాస్ జనార్ధన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల మధ్యలో ఉండి వాళ్ళు ఎన్నో కష్టాలలో ఉన్నప్పుడు వారికి ధైర్యం చెప్పామని అలాంటి మనోధైర్యాన్ని కల్పించిన మనమే మానసికంగా కృంగిపోకుండా ఆత్మహత్యలు చేసుకోవద్దని ధైర్యంగా ఉంటూ మన బ్రతుకుల కోసం ఆర్థికంగా ఉండడానికి సమాజంలో పని చేసుకుంటూ ఉండాలని, ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ మన కుటుంబాలకు అండగా అందరం నిలబడాలని వారన్నారు. ప్రతి ఒక్కరికి ప్రతి కుటుంబానికి సమస్యలు ఉంటాయని సమస్యలు ఉన్నంత మాత్రాన తొందరపడి నిర్ణయాలు తీసుకోకుండా ఆలోచించి ధైర్యంగా ముందుకు నడవాలని సలహా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగా లొంగిపోయిన మాజీ మావోయిస్టులకు అండగా ఉంటూ ఉపాధి అవకాశాలను చూపించి ఆదుకోవాలని ప్రభుత్వానికి మాజీ రైతు బంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ఏతం కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.



# అంగరంగ వైభవంగా బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవం

### కళ్యాణానికి భారీగా తరలివచ్చిన భక్తులు

**చేర్యాల ఏప్రిల్ 01 (జనం సాక్షి):**

చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో కురుమ,గొల్ల కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీ బీరప్ప- కామరాతి, అక్క మహంకాళి, శ్రీ చౌడలమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ట కళ్యాణం మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిపారు. దేవతలను అలంకరణ చేసి లింగాలను పూజించి దేవాలయం వద్ద పట్నం వేసి అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. అంతకుముందు మహిళలు బోనాలతో ఊరేగింపు చేసి శివసత్తుల పూనకాలు, బీర్ల కళాకారుల విన్యాసాలు నిర్వహించారు. బీరప్ప కల్యాణోత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చి బీరప్ప కల్యాణం పట్నం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీరప్ప పండుగకు కథను వీక్షించేందుకు కురుమ, గొల్ల కులస్తులే కాకుండా పలు కులాల ప్రజలు, గ్రామస్తులు, ఇతర భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న:గొల్ల కురుమలు

### అన్నదాతగా నిలిచిన సందబోయిన వెంకటేష్

**చేర్యాల ఏప్రిల్ 01 (జనం సాక్షి):**

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని గొల్ల కురుమ సంఘం నాయకులు అన్నారు. గొల్ల కురుమల ఆరాధ్య దైవమైనటువంటి బీరప్ప కామరతి, అక్క మహంకాళి శ్రీ చౌడమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. కళ్యాణం సందర్భంగా ఆకునూరు గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకుడు సందబోయిన వెంకటేష్ యాదవ్ బియ్యం దాతగా నిలిచి మహా అన్నదానం నిర్వహించారు. వెంకటేష్ యాదవ్ ను గొల్ల కురుమ కులస్తులు సన్మానించి అభినందించారు.

